# సూర్య

www.suryaa.com

18వ వసంతంలోకి

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

మంగళవారం 08, ఏప్రిల్ 2025 పేజీలు - 8


# స్ఫటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతో పాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగు తున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన.

# వచ్చే నెల 12న మిస్ వరల్డ్ పోటీదారుల రాక

## కలెక్టర్ ఇలా త్రిపాఠి







నల్గొండ జిల్లా బ్యూరో

బుద్ధపూర్ణిమ సందర్భంగా మే 12న నాగార్జునసాగర్ వద్ద ఉన్న బుధవనాన్ని సందర్శించనున్న మిస్ వరల్డ్ పోటీదారుల రాక సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మిస్ వరల్డ్ పోటీ దారుల రాక ఏర్పాట్ల విషయమై సోమవారం సాయంత్రం ఆమె తన ఛాంబర్ లో పర్యాటక, రెవెన్యూ, పోలీస్, తదితర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆసియా దేశాలకు చెందిన 30 మంది ప్రపంచ సుందరి ఫోటిదారులు బుద్ధపూర్ణిమ సందర్భంగా నాగార్జునసాగర్ వద్ద ఉన్న బుద్ధ వనానికి రానున్నారని, ఇందులో భాగంగా ఆరోజు సాయంత్రం 4:30 నుండి 7:30 వరకు విజయ విహార్, బుద్ధ వనంలలో వారు గడిపే అవకాశం ఉందని తెలిపారు. ముందుగా వీరు హైదరాబాద్ నుండి వచ్చే దారిలో చింతపల్లి వద్ద కాసేపు విశ్రాంతి తీసుకుని బుద్దవనానికి బయలుదేరుతారని, అనంతరం బుద్ధ వనంలో జాతక వనం పరిశీలిస్తారని, అనంతరం బుద్ధుని ధ్యాన మందిరంలో ధ్యానంలో పాల్గొంటారని, అందువల్ల వారికి ఎలాంటి లోటు పాట్లు కలగకుండా చూసుకోవాలని ఆమె ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం తీసుకోవాల్సిన ఏర్పాట్లపై రెవెన్యూ అధికారులకు అలాగే బందోబస్తుపై పోలీసులు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. పాసులు ఉన్న వారిని తప్ప ఇతరులు ఎవరిని బుద్ధ వనంలోకి అనుమతించకూడదని చెప్పారు. విజయ్ విహార్‌లో వారు విశ్రాంతి తీసుకునేందుకు రూములు సిద్ధం చేయాలని, ఒకవేళ నాగార్జునసాగర్ డ్యామును చూసేందుకు వచ్చినట్లయితే అక్కడ ఏర్పాట్లు చేయాలని చెప్పారు. మున్సిపల్ సిబ్బంది తాగునీరు, దారి పొడవున పారిశుధ్యం నిర్వహించాలన్నారు. ప్రపంచ సుందరి పోటీలో పాల్గొనేవారు తిరిగే అన్ని ప్రదేశాలను ముందే తిరిగి పరిశీలించాలని, సిసిటీవీలు ఏర్పాటు చేయాలని, మెడికల్ టీం ,ఫైర్ టీములు ఏర్పాటు చేయాలని,ఆహారం ,తాగునీరుతో పాటు, అన్ని విషయాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రత్యేకించి ఒక్కో ప్రదేశం వద్ద ఒక సీఐ స్థాయి అధికారిని ఇన్చార్జిగా నియమించాలని పోలీసు అధికారులతో కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఆమె పునరుద్ఘాటించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, బుద్ధవనం ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ సూధన్ రెడ్డి, మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్, మిర్యాలగూడ మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారుల తోపాటు, జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతి, ఫారెస్ట్ అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# రాబోయే తరానికి రాముని చరిత్ర కోసమే సీతారాముల కళ్యాణం

## - ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : సావర్కర్ చౌరస్తాలో సనాతన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడి కళ్యాణం భువనగిరి గణేష్ ఉత్సవ సమితి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి అఖండ జ్యోతి యాత్ర కమిటీ, రోటరీ క్లబ్, పుర ప్రముఖుల సహకారంతో అత్యంత వైభవంగా జరిగింది. శ్రీ సీతారాముల వార్లను పురప్రముఖులు సంప్రదాయ బద్ధంగా ఎదుర్కోలు ఉత్సవం ఘనంగా జరుపుకుని విద్యుత్ దీపాలు, బాజా భజంత్రీలు అన్ని రకాల పూవులతో కూడిన కళ్యాణ మండపంలో శ్రీ సీతారామ చంద్రులు బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య ఆసీనులు కాగా, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

మిగతా 2లో

# చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## మద్యం తాగి వాహనలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

## డీఎస్పీ శివరాంరెడ్డి





కనగల్, మేజర్‌న్యూస్ : శాంతి భద్రతలతో పాటు ప్రజాసేవలో పోలీసులు ముందుంటారని నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోకనగల్ పోలీసుల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. వేసవి కాలంను దృష్టిలో ఉంచుకుని ప్రజల దాహర్తిని తీర్చుటకు తమ వంతు కృషి చేస్తున్నామని వాహనదారులు,చోదకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అర్జీ దారులకు పోలీసు స్టేషన్‌లోనే సత్వర న్యాయం

మిగతా 2లో

# ప్రభుత్వ ప్రధామ్య పథకాల అమలులో జాప్యం లేకుండా చూడాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ



నల్గొండ జిల్లా బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వ ప్రధామ్య పథకాల అమలులో జాప్యం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ తర్వాత జిల్లా అధికారులతో నిర్వహించిన సమ్మిళిత సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమైన కార్యక్రమాల నిర్వహణలో మండల ప్రత్యేక అధికారులను భాగస్వామ్యం చేయాలన్నారు. తాగునీటికి ఎక్కడ సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేకించి ఆర్డబ్ల్యూఎస్,మిషన్ భగీరథ అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. వయోవృద్ధులు, దివ్యాంగులకు నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమానికి ఇదివరకే నిర్దేశించినట్లుగా సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. దేవరకొండ డివిజన్లో పౌష్టికాహార ప్రాముఖ్యత పై మరోసారి సదస్సు నిర్వహించడం జరుగుతుందని, స్థానిక శాసనసభ్యులను ఇందులో భాగస్వామ్యం చేయడం జరుగుతుందని, ఇందుకు సంబంధించి ప్రణాళిక రూపొందించాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. ఈనెల 8 నుండి 10 రోజులపాటు పోషణ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, ఈ కార్యక్రమంలో భాగంగానే మహిళలు, గర్భిణీలు, పిల్లలు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం ఆరోగ్య జాగ్రత్తలపై గిరిజన ప్రాంతాల్లోని మహిళలకు తెలియజేసే విధంగా మరోసారి అవగాహన నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. అంతేకాక టీఎస్ ఐ-పాస్ కింద వచ్చిన దరఖాస్తులను ఆమోదించారు. అధనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఇంచార్జి డిఆర్ఓ వై.అశోక్ రెడ్డి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, జిల్లా అధికారులు, తదితరులు హాజరయ్యారు. సోమవారం ప్రజావాణిలో 92 మంది దరఖాస్తుదారులు వారి దరఖాస్తులను సమర్పించారు.

సూర్య



# ఉప్పలమ్మ రజక వృత్తిదారుల సంఘం కమిటీ ఎన్నిక



మోత్కూర్, మేజర్‌న్యూస్ : ఉప్పలమ్మ రజక వృత్తిదారుల నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడిగా కూసంపల్లి యాకయ్య, ఉపాధ్యక్షునిగా బొడ్డుపల్లి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా బొడ్డుపల్లి యాకయ్య, సహాయ కార్యదర్శిగా కూసంపల్లి సోమనర్సయ్య, కోశాధికారిగా కూసంపల్లి కృష్ణ, కన్వీనర్లుగా బొడ్డుపల్లి సతీష్, కూసంపల్లి ఉప్పి, సలహాదారులుగా బొడ్డుపల్లి మైసయ్య, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులుగా బొడ్డుపల్లి రాములమ్మ, బొడ్డుపల్లి అంజమ్మ, బొడ్డుపల్లి సుభద్ర, కూసంపల్లి లక్ష్మి, బుగ్గమ్మ, అంజమ్మ తదితరులను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా బొడ్డుపల్లి మైసయ్య మాట్లాడుతూ రజకుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేయనున్నట్లు తెలిపారు.

# బుట్టి కృష్ణయ్యకు నివాళులు



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన బుట్టి కృష్ణయ్య అనారోగ్యంతో ఆదివారం మృతి చెందగా ఈ విషయం తెలుసుకొని సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి నరసింహ గౌడ్ ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు మారగోని యాదయ్య, టేకుల అంజిరెడ్డి, జనగాం సత్యనారాయణ, అంతటి రాజు, కాటం సత్తయ్య, గోలి శంకరయ్య, రూపని ఎల్లయ్య, ముడుపు యాదిరెడ్డి, దొండ యాదయ్య, వట్టిపల్లి మల్లేష్, దేశ బోయిన మల్లేష్ యాదవ్, మంకాల లింగస్వామి, నోముల రాము, అంశల శ్రవణ్ కుమార్, దేవి రెడ్డి లలింగారెడ్డి, కూరాకుల సురేష్, గోలి మహేష్, చిరుగొని శ్రీశైలం, చెరుకు శ్రీకాంత్, గోలి సురేష్, వడ్డేపల్లి శివ ప్రసాద్, వెన్నపూసల శ్రీశైలం, గుర్రం అంజనేయులు, యూత్ కాంగ్రెస్ నాయకులు అరూరి శివ కుమార్, బైకానీ స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేసిన కేదారి గౌడ్

రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండల కేంద్రం పెరికవాడకు చెందిన నరిశెట్టి బాలకరున ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులకు సోమవారం స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐరెనీ నవీన్, గొల్లైన స్వామి, పిండికూర మహేశ్, గౌటే సాయి, చింటు, ఉప్పరి గణేష్, దాసరి బబ్లూ, దిడ్డి అవినాష్,గౌటే భాస్కర్ పాల్గొన్నారు.



# భీమ్ యాత్రను విజయవంతం చేద్దాం

## – భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం – బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్

భువనగిరి, మేజర్‌న్యూస్ : మన తలరాతలు మార్చిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్‌ల జయంతి ఉత్సవాలు ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి ఎనిమిది గంటల వరకు వివిధ రకాల వర్గాల వారిచే రోజువారి అంబేద్కర్ ఐడియాలజీ మహనీయుల చరిత్రలను తెలుసుకోవడం కోసం రావాలని బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఈనెల 05 నుండి 14వ తేది అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే ప్రతి ఒక్కరూ విధిగా పాల్గొనాలని, అదేవిధంగా దేశంలో వస్తున్న మార్పులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న వివిధ ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ పరం చేస్తున్నటువంటి వాటికి మరియు జనాభా దామాషా ప్రకారం దళితులకు రిజర్వేషన్ల శాతం పెంచాలని వివిధ మన ప్రాంతంలో స్థానికంగా ఉన్న సమస్యలపై ప్రభుత్వానికి కనువిప్పు కలిగించడం కోసం 14వ తేదీ హైదరాబాద్ చౌరస్తా నుండి భువనగిరి పురవీధుల మీదుగా అంబేద్కర్ చౌరస్తా వద్దకు నిర్వహించుకునే భీమ్ యాత్రను రాజ్యాంగ పరిరక్షకులుగా ప్రతి ఒక్కరు విధిగా పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. జయంతి వరకు మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. సోమవారం భువనగిరి మున్సిపల్ పట్టణంలోని 9వ వార్డు సింగన్నగూడెం, 11వ వార్డులోని బొమ్మాయిపల్లి దళిత



కాలనీలలో గోడ పత్రికను అవిష్కరించి, అనంతరం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నాయకులు బర్రె సుదర్శన్, దొనకొండ రాములు, సిరిపంగ శివలింగం, ఇటికల దేవేందర్ మాదిగ, బొంతల నర్సింగ్ రావు,నిలిగొండ సంపత్, నిలిగొండ శివ, దొనకొండ నర్సిహ్మ, దాసరి మధు, దాసరి నరసింహ, దాసరి లక్ష్మయ్య, దాసరి స్వామి, చిలువేరు రమేష్, కుర్రం పోచలు, దాసరి జైపాల్, బర్రె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజికవేత్త, ప్రజల మనిషి

# ఎంఏ మజీద్ బాబా జన్మదిన వేడుకలు



భువనగిరి, మేజర్‌న్యూస్ : బాబా ఇన్‌ఫ్రా డెవలపర్ అధినేత ఎం.ఏ.మజీద్ బాబా జన్మదిన వేడుకలు ఈరపాక నర్సింహా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. భువనగిరి పట్టణంలోని స్థానిక బహార్ పేట్‌లో మాజీ కౌన్సిలర్, ప్రముఖ కాంగ్రెస్ నాయకులు ఈరపాక నర్సింహా ఆధ్వర్యంలో బాబా ఇన్ఫ్రా క్రిస్టల్ టౌన్ షిప్ అధినేత మజీద్ బాబా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈరపాక నరసింహ మాట్లాడుతూ తాను సంపాదిస్తూ సంపాదించిన దాంట్లో పేదలకు తన వంతు సహాయం చేస్తున్న గొప్ప మనిషి మజీద్ బాబా అని అన్నారు. భగవంతుడు నూరు కాలాలపాటు దీవించాలని, రాబోయే రోజులలో ప్రజల మనిషిగా నిలబడాలని, అల్లా ఆశీస్సులు నిండుగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కేక్ కట్ చేసి బాబాకు అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్య యూత్ సభ్యులు, క్రాంతి రెడ్డి, బింగి నరేష్ పాల్గొన్నారు.

# సీఎం సహాయనిది పేదల పాలిట ఒక వరం

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్ రెడ్డి

నూతనకల్, మేజర్‌న్యూస్ : సీఎం సహాయనిది పేదల పాలిట ఒక వరమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొత్తతండ గ్రామపంచాయతీలోని గుగులోత్ మణికుమార్‌కు సీఎం సహాయనిధి నుండి వచ్చిన 39వేల రూపాయల చెక్కును అందజేసి మాట్లాడారు. అనుకోని ప్రమాదాలకు గురైన, అనారోగ్యానికి గురైన నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిది ఒక వరమని పేర్కొన్నారు.కొత్త తండా గ్రామపంచాయతీ ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి అయిందని ఇంతవరకు ఎలాంటి చెక్కు గ్రామస్తులకు రాలేదని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే తండాకు మొదటి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బానోతు శ్రీను, నాయకులు యాస సోమిరెడ్డి, కాసోజు మధుచారి, కాసోజు ఉపేంద్ర చారి,వెంకన్న, హనుమంతు నాయకులు పాల్గొన్నారు.



# చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

జరిగేల చర్యలు చేపడుతామన్నారు. యువతు చేడు వ్యసనాలకు పాల్పడకుండా సన్మర్గాం ఎంచుకోవాలని పేర్కోన్నారు.వేసవి దృష్టిలో ఉంచుకుని బడిపిల్లలను ఈతకు వెల్లకుండా తల్లిదండ్రులు తగు జాగ్రతలు తీసుకోవాలన్నారు.రాత్రి సమయాల్లో ఆరు భయట ఆదమరిచి నిద్రిస్తే అంతే సంగతులని, ప్రతి ఒక్కరు జాగ్రత ఉండాలన్నారు. శుభకార్యలాకు వెల్లేటప్పుడు విలువైన ఆభరణలు బ్యాంకుల్లో, లాకర్లులలో దాచుకోవాలన్నారు.అనంతరం డ్రంక్ యండ్ డ్రైవ్ నిర్వహించారు. మద్యతాగి వాహణాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.కార్యక్రమంలో సీఐ ఆదిరెడ్డి, ఎస్ఐ విష్ణు, నర్సింగు కృష్ణయ్య, మెరుగు శివయ్య,నర్సింగు వెంకటేశం(లోకల్) సిబ్బంది రషీద్ బూరాన్, వెంకన్న, ఎర్ర సైదులు, దస్తగిరి, నిమ్మ బేబిశాలిని, మోహన్, సైదులు,రమేష్,సురేష్, జానయ్య, రాజు, గోపినాయుడు తదితరులు పాల్గోన్నారు.

# రాబోయే తరానికి రాముని చరిత్ర కోసమే సీతారాముల కళ్యాణం

(మొదటిపేజీ తరువాయి)

చేతుల మీదుగా కన్యాధార కొనసాగుతుండగా, పురప్రముఖుల జయ జయ ధ్వానాల నడుమ సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. ఇట్టి కార్యక్రమంను ఉద్దేశించి కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్ తరాలు శ్రీ రాముణ్ణి అదర్శంగా స్వీకరించి, తల్లి తండ్రుల ఆజ్ఞ అన్నదమ్ముల బంధం భార్య భర్తల అనుబంధం ధర్మ పరిపాలన ఇలాంటి గొప్ప గొప్ప ఘట్టాలు శ్రీ రాముని చరిత్రలో ఉన్నాయని, కాబట్టి ప్రతి ఇంటిలో ప్రతి వీధిలో ఆయన కళ్యాణం జరుపుకోవాలని, అప్పుడే మన సమాజంలో సంస్కృతి ఆధ్యాత్మికత భక్తి భావాలు పెరుగుతాయని అన్నారు. కార్యక్రమం నిర్వహిస్తున్న సనాతన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి వారిని అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో దేవరకొండ నర్సింహ చారి, రత్న పురం శ్రీ శైలం, తాటిపల్లి రవీందర్, నేమూరి అశోక్ గౌడ్, సద్ది వెంకట్ రెడ్డి, కూర వెంకటేష్, పోతం శెట్టి వెంకటేశ్వర్లు, మోహన్ రెడ్డి, మాయ దశరథ, రత్న పురం బలరాం, జగన్, మోహన్ రెడ్డి, ఏ.వి.కిరణ్, పోలా శ్రీనివాస్, చందా మహేందర్, కరిపే నర్సింగరావు, సాల్వెర్ శ్రీనివాస్, కళ్యా నాగరాజు, గీస కొండల్, హిరేకర్ నాగరాజు, కుంచం రాజు, నామోజు రాజు, కూరెళ్ల రామాచారి కాలేర్ లక్ష్మణ్, బుచ్చి రెడ్డి, దేవేందర్ చారి, చింత రవి, ఎదగని సంతోష్ లతో పురోహితులు కప్పగంతుల ప్రవీణ్ శర్మ, సాయి శర్మ,బిస్మ. సిద్దేశ్వర్‌ల సమక్షంలో కళ్యాణం ఘనంగా నిర్వహించినారు.

### ఈనెల 14 నుండి 20 వరకు

# డివైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర

**- ఎస్ఐ చేతుల మీదుగా సైకిల్ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ**

**- డ్రగ్స్ గంజాయి వద్దు మన ఆరోగ్యం ముద్దు - ఆన్‌లైన్ బెట్టింగ్ వద్దు మన కుటుంబం ముద్దు**



వలిగొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్ గంజాయి వద్దు మన ఆరోగ్యం ముద్దు, ఆన్‌లైన్ బెట్టింగులు వద్దు మన కుటుంబం ముద్దు అనే నినాదంతో 250 కిలోమీటర్లు 55 గ్రామాలు కలుపుకొని యువ చైతన్య సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నట్లు డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్, మండల అధ్యక్షులు ధ్యానబోయిన యాదగిరి లు అన్నారు. సోమవారం స్థానిక ఎస్ఐ వి.యుగంధర్ గౌడ్ చేతుల మీదుగా సైకిల్ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం డివైఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ హైదరాబాద్ మహానగరానికి కూతవేటు దూరంలో ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లాలో యదేచ్ఛగా డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ విపరీతంగా సాగుతుందని 17 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలలోపు యువకులు వీటికి బానిసలుగా మారి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రామాలలో అనేకమంది నిరుద్యోగులు యువత ఉపాధి అవకాశాలు లేక ప్రభుత్వాల నుండి ప్రోత్సాహం లేక కుటుంబాలు గడవక వారి జీవితాలను దినదిన గండం గా గడుపుతూ ఇలాంటి డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగులకు అలవాటు పడుతున్నారని వారు అన్నారు. ప్రభుత్వాలు మారుతున్న పాలకులు మారుతున్న యువత పరిస్థితి మాత్రం రాష్ట్రంలో జిల్లాలో రోజురోజుకు డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ పెరిగిపోతుంది తప్ప ఎక్కడ కూడా ప్రభుత్వాల నుండి దీర్ఘకాలిక నివారణ చర్యలు చేపట్టడం లేదని వారు అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆర్భాటపు ప్రచారాలు తప్ప ఆచరణలో మాత్రం ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు నిర్వహించే యువ చైతన్య సైకిల్ యాత్ర జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు వీరితోపాటు డివైఎఫ్ఐ నాయకులు అనగంటి గణేష్,మైసోల్లా నరేందర్,నల్లగంటి సాయి, అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

### అణగారిన వర్గాల కోసం

# నిరంతరం పోరాడే నాయకుడు నెల్లికంటి సత్యం

**- బిసి నేతలు - ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకు శుభాకాంక్షలు తెలిపిన బీసీ నేతలు**




మునుగోడు, మేజర్‌న్యూస్ : అణగారిన వర్గాల కోసం నిరంతరం పోరాడే నాయకుడు నెల్లికంటి సత్యం అని బీసీ యువజన, విద్యార్థి సంక్షేమ సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగంటి విజయ్ గౌడ్, బూడిద మల్లి ఖార్జున్ యాదవ్ లు అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ ఎన్నికల్లో సిపిఐ పార్టీ నుంచి నూతనంగా ఎన్నికై ఎమ్మెల్సీగా పదవి ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టిన నెల్లికంటి సత్యంను వారు హైదరాబాద్ లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లికంటి సత్యంకు పదవి రావడం పట్ల బీసీలు చాలా సంతోషంగా ఉన్నారు అని తెలిపారు. అన్ని వనరులు ఉండి అభివృద్ధిలో వెనుకబడ్డ మునుగోడు ప్రాంతం నెల్లికంటి సత్యం ఎమ్మెల్సీగా పదవి బాధ్యతలు స్వీకరించడంతో ప్రగతి బాహుట ఎగురనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రతి పల్లెలో, పట్టణంలో గులాబీ జెండా ఎగరవేయాలి

**- వెయ్యి మందితో పాదయాత్రగా సభకు - మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**




కోదాడ, మేజర్‌న్యూస్ : ఈనెల 27న వరంగల్‌లో జరగనున్న బారాస పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభ సందర్భంగా కోదాడ నియోజకవర్గ ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశాన్ని పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే బొల్లా మల్లయ్య యాదవ్ సోమవారం తన నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభకు నియోజకవర్గంలోని కార్యకర్తలు భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సభకు యువత విద్యార్థు లు 1000 మందితో పాదయాత్రగా సభకు తరలివెలనున్నట్లు తెలిపారు.తెలంగాణలో పార్టీ స్థాపించి పార్టీ పెట్టి లక్ష్యం సాధించి, తర్వాత అధికారంలోకి వచ్చి దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రాన్ని పాలించిన ఘనత కేసిఆర్ కి దక్కుతుందన్నారు.ఆ లక్ష్యంతో అద్భుతమైన అభివృద్ధి సాధించి దేశానికి ఆదర్శంగా నిలిచిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో కోదాడ సత్తాను చాటాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలు ప్రజా వ్యతిరేకత వరంగల్ సభ వేదికగా అధినేత కేసిఆర్ ఎండ కడతారని అన్నారు. రుణమాఫీ రైతుబంధు సగం మందికి కూడా ఇవ్వకుండా మోసం చేశారని విమర్శించారు.భూముల అమ్మకాల పేరుతో మూగ జీవాల గోస ప్రభుత్వానికి తగులుతుందని అన్నారు. కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల్లో పంట పొలాలు ఎండిపోతున్న జిల్లా మంత్రి పట్టించుకోవడంలేదని విమర్శించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ బహిరంగ సభకు సంబంధించిన గోడ పత్రిక ను పార్టీ నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు ఎస్.కె నయం సుంకర అజయ్ కుమార్ తొగర్ రమేష్ తో పాటు పలువురు నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు ధులు పాల్గొన్నారు.

# భాస్కర్‌ను పరామర్శించిన నాయకులు



మోత్కూరు, మేజర్‌న్యూస్ : ప్రమాదవశాత్తు బైక్ ప్రమాదంలో గాయపడ్డ సదర్శపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పల్లెర్ల భాస్కర్‌ను సోమవారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెలు ఆదేశానుసరం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఎమ్మెల్యే ఇచ్చిన ఆర్థిక సహాయం ఐదు వేలు అందచేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ గుర్రం లక్ష్మి నర్సింహారెడ్డి, పేలపూడి సత్యనారాయణ చౌదరి, పిఎసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకన్న చౌదరి, మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, పాటిమట్ల గ్రామశాఖ అధ్యక్షులు చిరుమర్తి యాదయ్య, మాజీ కౌన్సిలర్లు బొల్లేపల్లి వెంకటయ్య, లెంకల వేణు, బండారి వెంకట్ రెడ్డి, మల్లెపాక సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటి విద్యార్థులను అభినందించిన ఎంఈవో



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని గాయత్రి హైస్కూల్ నందు ఐఐటీ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఈవో సుంకోజు భాస్కర్ మాట్లాడుతూ ఒకప్పుడు ఐఐటి అనేది పట్టణాలకు, టౌన్ లకు మాత్రమే పరిమితమై చాలా వ్యయంతో కూడుకున్న చదువుగా ఉండేది. ఇప్పుడు దానిని మండల స్థాయికి తీసుకొచ్చిన ఘనత గాయత్రి పాఠశాల దక్కింది అని కొనియాడారు. రానున్న రోజుల్లో పోటీ ప్రపంచానికి తట్టుకొని నిలబడేటట్లు విద్యార్థులకు ఐఐటి ఎంతో సహాయపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గాయత్రి హైస్కూల్ చైర్మన్ తవుటం నరహరి, వైస్ చైర్మన్ పనుమట్టి మురళీధర్ రెడ్డి, కరస్పాండెంట్ భీమిడి యాదిరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ కొంతం బిక్షపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పాల కుర్ల వెంకటేశం, ప్రిన్సిపల్ అనురాధ, ఐఐటీ ఉపాధ్యాయులు ముత్యాల స్వామి, సాయి తేజ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# నూతన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకు ఘన సన్మానం

మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ ఎన్నికల్లో సిపిఐ పార్టీ నుంచి నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సోమవారం శాసన మండలిలో పదవి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మునుగోడు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు, తాజా మాజీ సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, పిఏసిఎస్ డైరెక్టర్ జిట్టగోని యాదయ్య, బొల్లం వెంకన్న యాదవ్, తీర్పారీ వెంకటేశ్వర్లు తది తరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



చిలుకూరు, మేజర్‌న్యూస్ : చిలుకూరు మండల కేంద్రంలోని బేతవోలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా యాసంగి 2025 ధాన్యం(సన్నాలు) కొనుగోలు కేంద్రాలను సహకార సంఘం అధ్యక్షులు బజ్జూరి రవీంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సోదరులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం రైతులకు ఎంతో మేలు చేస్తుందని అదేవిధంగా నిబంధనలకు లోబడి తేమ శాతం17కు తక్కువగా ఉండే విధంగా ఆరబెట్టి తాలు లేకుండా తూర్పాల పట్టి కొనుగోలు కేంద్రమునకు తీసుకు వచ్చి మద్దతు ధర 2320 రూపాయలు, బోనస్ క్వింటాలకు 500 రూపాయలు పొందవలసినదిగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో చిలుకూరు ఎంఆర్ఓ ఆర్ ధ్రువ కుమార్ ఆర్ఐయమ్ సీతారామచంద్రరావు, ఏవో జెడ్ శ్రీధర్, ఏఈఓ చంద్రశేఖర్ బేతవోలు పంచాయతీ కార్యదర్శి డి.సత్యనారాయణ సహకార సంఘ కార్యదర్శి సయ్యద్ ఫాషా, సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు మండల కేంద్రంలో ఐకెపి కేంద్రాన్ని ఎమ్మార్వో ధ్రువ



కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సోదరులందరూ ఐకెపి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఏపీఎం నరసింహా గౌడ్ ఐకెపిసి సిబ్బంది కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీత వెంకటేశ్వర్లు చిలుకూరు గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోందు మియా నాయకులు ఎడవల్లి పుల్లారావు హనుమంతరావు కొల్లు నాగయ్య గన్నా అశోక్, వెంకటయ్య, రమేష్, ఏఈఓ శిరీష, సునీత, స్వరూప, ఐకెపి నిర్వాహకులు రైతులు నాయకులు పాల్గొన్నారు.

**కనగల్ :** ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని



డీఆర్‌డీవో రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చర్లగౌరారం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యంను వ్యవసాయ క్షేత్రాల్లోనే ఆర పెట్టుకుని కేంద్రాలకు తరలించి కాంటా వే యాలన్నారు.కాంటా వేసేటపుడు నిర్వహకులు క్రమ పద్దతిని పాటించాలన్నారు.నిర్వహకులు రైతుల వద్దనుంచి అక్రమ వసులకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.హమాలీలకు రైతులు సహకరించాలని సూచించారు.అంతక ముందు ఏవో అమరేందర్ గౌడ్, ఎపీఎం సంకు హరి బోయినపల్లి,రేగట్టే,లింగాలగూడేం,వేంరెడ్డిగూడేం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఆయా కార్యక్రమాల్లో సీసీలు వసంత,విజయ,ప్రభాకర్,సీఆర్‌పీ జానకి,ఎల్లమ్మ ఆలయ చైర్మన్ చీదేటి వెంకట్‌రెడ్డి, ఆర్‌టీఏ సభ్యులు కూసుకుంట్ల రాజారెడ్డి, కిసాన్ సెల్ జిల్లా కన్వీనర్, నాయకులు వేంరెడ్డి భూపాల్‌రెడ్డి, నర్సిరెడ్డి, చిలకరాజు వెంకన్న,కలకూరి నాగరాజు, కార్యదర్శి సంతోష్‌రెడ్డి, నర్సింహ్మా, ఐకేపీ నిర్వహకులు,వీబీకేలు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

**తుంగతుర్తి :** సన్న బియ్యం పంపకంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శమని స్థానిక



ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. సోమవారం తుంగతుర్తి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. వెలుగుపల్లి ఐకెపి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రం మరియు తుంగతుర్తిలో ఫ్యాక్స్ తుంగతుర్తి వారి ఆధ్వర్యంలో, వెలుగుపల్లి ఐకెపి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డి, జిల్లా మహిళ అధ్యక్షులు తిరుమలప్రగడ అనురాధ కిషన్‌రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుడిపాటి నర్సయ్య, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ నాయకులు పాల్గొన్నారు.

**మునుగోడు :** యాసంగి సీజన్‌కు సంబందించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకెపి, పాక్స్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించనున్నట్లు ఐకెపి ఏపీఎం దాసరి మైసేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం మద్దతు ద్వారా పొందాలన్నారు.

**అడ్డగూడూర్ :** అడ్డగూడూరు మండల పరిధిలోని జానకిపురం, చిర్రగూడూర్ గ్రామాలలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఏలాంటి ఇబ్బందులు పడకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో విక్రయించాలని కోరారు. దళారులకు వరి ధాన్యాన్ని విక్రయించకుండా ప్రభుత్వం నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోని మద్దతు ధర పొందాలన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం లబ్దిదారుడి జానకిపురం గ్రామానికి చెందిన అంబటి రామచంద్రు కుటుంబాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఏ విధంగా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ నిరంజన్‌రెడ్డి, తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపిడిఓ శంకరయ్య, ఏవో పాండురంగచారి, పిఏసిఎస్ సిఈఓ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ లింగాల నర్సిరెడ్డి, ఇటికాల చిరంజీవి, బాలెంల విద్యాసాగర్, పాశం సత్యనారాయణ, కోట విద్యాసాగర్‌రెడ్డి, కేసరపు శ్రీనివాసరెడ్డి, బాలెంల సైదులు, మందుల సోమన్న, సమ్మయ్య, శ్రీను, నాగరాజు, శ్రీనివాస్, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

# తల్లి బిడ్డ ఆరోగ్యం సమాజానికి పునాది

## – మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : తల్లి ఆరోగ్యం ఆరోగ్యకర సమాజానికి పునాది అని మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ 2025 సంవత్సరానికి తల్లి బిడ్డల ఆరోగ్యం తీసుకోవాల్సిన రక్షణ చర్యల గురించి ఈ సంవత్సరం అంతా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించినట్లు తెలియజేశారు. తల్లులు, నవజాత శిశువుల ఆరోగ్యం వ్యక్తులకే కాకుండా మొత్తం సమాజ శ్రేయస్సుకు ఆధారమని, ఆరోగ్యకరమైన తల్లి ఆరోగ్యకరమైన తరానికి జన్మనిస్తుందన్నారు. ప్రజలు తమ జీవనశైలిలో మార్పులను చేసుకోవడం ద్వారా మెరుగైన ఆరోగ్యాన్ని సంపాదించుకుని సంతోషంగా జీవించ వచ్చన్నారు.కార్యక్రమంలో పిహెచ్ఎన్ నూర్జహాన్‌భేగం, సూపర్‌వైజర్ చల్ల పద్మ, ఇందిరాల రామకృష్ణ,అలివేలు,స్వరూప, లక్ష్మి, నర్సింగ్ ఆఫీసర్ మరియమ్మ, ఆశా కార్య కర్తలు పాల్గొన్నారు.

# గంగా భవాని జాతర

## దిష్టి పూజలో పాల్గొన్న చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మాచినపల్లి గ్రామ యాదవుల ఆహ్వానం మేరకు తానంచర్ల శ్రీశ్రీ గంగాభవాని తల్లి జాతరకు చేసే దిష్టి పూజా కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పాల్గొని సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ గతంలో భారీ వర్షాలకు ఆలయ ప్రహరీ గోడ కూలిపోవడంతో మాచినపల్లి యాదవుల కోరిక మేరకు ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారులు యాసారపు లింగయ్య,వేల్పుల లింగయ్య, బొల్క లింగయ్య,మాజీ ఎంపీటీసీలు బండపల్లి సాగర్, గాజుల వెంకటయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొల్క సైదులు యాదవ్, యాదవ సంఘం నాయకులు బొల్క గంగయ్య, వేల్పుల లింగయ్య, వీరబోయిన వెంకన్న,బొల్క మల్లయ్య,వేల్పుల నర్సయ్య,బొల్క సందీప్, వీరబోయిన పెద్ద ఎర్రయ్య, బొల్క అవిలయ్య,మట్టపల్లి సందీప్, వీరబోయిన గంగాధర్, బొల్క నవీన్, వేల్పుల ఉప్పలయ్య, గుండాల పిచ్చయ్య, నాగయ్య, సోమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురిగి రామచంద్రు, ఎల్లయ్య, బాలు, వీరన్న, గణేష్, మహేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# షాదీ ముబారక్, కళ్యాణ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 470 మంది లబ్ధిదారులకు ప్రభుత్వ నుండి మంజూరైన నాలుగు కోట్ల 70 లక్షల 54,520 చెక్కులను సోమవారం కోదాడలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం పై ఆర్థిక భారం ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, గ్రంథాలయ జిల్లా చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ సర్పంచులు ఎర్నేని వెంకటరత్నం బాబు, పారా సీతయ్య, ఆర్డీవో సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల, మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు,అన్ని మండలాల నాయకులు, అధికారులు పట్టణ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

గరిడేపల్లి,మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గారకుంట గ్రామంలో ఉపాధిహామీ పనులు నిర్వహిస్తున్న కూలీలకు హెచ్ఎన్ఎస్ బ్రదర్స్ ఆధ్వర్యంలో 30 మంది ఉపాధిహామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. వేసవికాలంలో పనులు చేస్తున్న ఉపాధి కూలీల ఆరోగ్య మెరుగుకొరకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసినట్లు నిర్వాహకులు,ఫౌండేషన్ సభ్యులు గుగులోతు నరేందర్‌నాయక్ తెలిపారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ బొబ్బ వెంకట్‌రెడ్డి, ఉపాధిహామీ కూలీలు వెంకట్రామ నాయక్, బాలునాయక్, నాగరాజు, బచ్చలకూరి మైసలు, చంద్రరావు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి



కోదాడ, మేజర్‌న్యూస్ : చత్తీస్‌ఘడ్‌లో ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేయాలని, ఆదివాసి జాతి హననాన్ని ఆపాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర అధ్యక్షుడు ఒక వంతుల కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వక్కవంతుల కోటేశ్వరరావు, ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొడ్డ వెంకటయ్యలు పాల్గొని మాట్లాడాతూ ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసి జాతి హననానికి బిజెపికి చెందిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హత్యాకాండకు తెగబడుతున్నాయని అన్నారు. చత్తీస్‌గడ్ రాష్ట్రంలో వందలాది మందిని ఎన్ కౌంటర్ల పేరిట హత్య గావిస్తున్నారని విమర్శించారు. ఈ హత్యకాండను ప్రత్యేకించి ఆదివాసి జాతి కాళ్ళ కింద ఉన్న ఖనిజ సంపాదను స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పటం కోసం వారిని హతమారుస్తున్న విధానాన్ని దేశంలోని రాజకీయ పార్టీలు ప్రజాసంఘూలు, మేధావులు, ఆలోచనపరులు తీవ్రంగా వ్యతిరేకించి ఖండించాలని అన్నారు. దేశంలో ఇప్పటికే ప్రభుత్వ రంగాలను కార్పొరేట్‌కు కట్టబెట్టారని, నేడు అడవి సంపదను అదానికి అప్పగించడానికి 2026 మార్చి నాటికి అడవుల నుండీ ఆదివాసులను గెంటి వేయడానికి ఆఫరేషన్ కగార్ ను తీసుకొచ్చిందని అన్నారు. ఆఫరేషన్ కగార్ వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా తెలంగాణ శాసనసభలో తీర్మానం చేసి ఆదివాసి జాతి రక్షణ కోసం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడాలని డిమాండ్ చేశారు. ఈ నెల 8న హైదరాబాదులో ఇందిరా పార్కు వద్ద జరిగే ధర్నాలో అధిక సంఖ్యలో ప్రజాసామిక వాదులు మేధావులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో రిటైడ్ ప్రధానోపాధ్యాయులు రామారావు, అడ్వకేట్ ఊయల నర్సయ్య, టీపిటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ నాయకులు కోటయ్య, టీపిటీఎఫ్ నాయకులు పెద్ద స్వామి, మస్తాన్, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఎన్ పాపిరెడ్డి, ఐఎఫ్టీయు జిల్లా సహాయ కార్యదర్శి వక్కవంతుల నరసింహారావు, రైతుకూలీ సంఘం నాయకులు అలుగుబెల్లి సత్యనారాయణ రెడ్డి, నాయిని వినయ్, పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి, పి ఓ డబ్ల్యు నాయకురాలు సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.



**నూతనకల్ :** సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో చత్తీస్‌ఘడ్‌లో నిర్వహించే ఆపరేషన్ కగార్‌ను, ఆదివాసి హననాన్ని తక్షణమే నిలిపివేయాలని హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్మాను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసి జాతి హననానికి బిజెపికి చెందిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎడతెగని విధంగా హత్యాకాండకు తెగబడుతున్నాయని అన్నారు. చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో వందలాది మందిని ఎన్కౌంటర్ల పేరిట హత్య గావిస్తున్నారని విమర్శించారు. ఈ హత్య కాండను ప్రత్యేకించి ఆదివాసి జాతిని స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం హతమారుస్తున్న విధానాన్ని దేశంలోని రాజకీయ పార్టీలు ప్రజాసంఘూలు, మేధావులు, ఆలోచనపరులు తీవ్రంగా వ్యతిరేకించి ఖండించాలని అన్నారు.దేశంలో ఇప్పటికె ప్రభుత్వ రంగాలను కర్పొరేట్‌కు కట్టబెట్టారని,నేడు అడవి సంపదను అదానికి అప్పగించడానికి 2026 మార్చి నాటికి అడవుల నుండి ఆదివాసులను గెంటివేయడానికి ఆఫరేషన్ కగార్‌ను తీసుకొచ్చిందని అన్నారు. దీన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసి ప్రజానీకం జల్, జంగిల్, జమీన్, ఇజ్జత్, హమారా హై అంటూ అడవిని, అడవిలోని సహజ సంపదలను రక్షించుకునేందుకు సాగిస్తున్న ఆదివాసీల విరోచిత పోరాటంపై క్రూర మారణకాండను అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించాలని అన్నారు. ఆపరేషన్ కగార్ భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా తీసుకువచ్చారని, దానిని వెంటనే ఉపసంహరించుకొని, అడవులను కాపాడాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అడవులను,అటవీ సంపదను కట్టబెట్టే ఒప్పందాలన్నింటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా తెలంగాణ శాసనసభలో తీర్మానం చేసి ఆదివాసి జాతి రక్షణ కోసం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముండ్ల మల్లయ్య, బోలగాని రమేష్,కుసు లింగయ్య, జటంగి లింగమల్లు, మున్న నాగరాజు,మున్న నాగమళ్ళు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి

## – దాసరి పాండు సిఐటియు జిల్లా అధ్యక్షులు



భువనగిరి, మేజర్‌న్యూస్ : అంగన్వాడీ టీచర్స్ ఆయాలకు వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని, రిటైర్మెంట్ ఆయాలకు రిటర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు అంగన్వాడీ టీచర్లు ఆయాలు తమ సమస్యలు పరిష్కరించాలని పెరుగుతున్న ధరలకు అనుకూలంగా అనుకూలంగా వేతనాలు పెంచాలని టీచర్స్‌కు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని టీచర్లకు ఐదు లక్షలు ఆయాలకు రెండు లక్షల చొప్పున ఇవ్వాలని అనేక పోరాటాలు చేయడం జరిగిందని సమ్మె సందర్భంగా గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో అంగన్వాడి టీచర్లు ఆయాల సమస్యలు పరిష్కరించలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కారం చేస్తామని రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లిస్తామని చెప్పింది అధికారంలోకి వచ్చే సంవత్సరం పూర్తయి చెప్పిన మాట నేటికీ అమలు చేయలేదని జిల్లాలో సుమారుగా వందమంది ఆయాలు టీచర్లు టీచర్లు ఆయాలు అంగన్వాడీ టీచర్లు ఆయాలు రిటైర్మెంట్ అయి సంవత్సరం కావస్తున్న నేటికీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించలేదని ఏళ్ల తరబడిగా గ్రామాల్లో పట్టణాల్లో చిన్నపిల్లలకు విద్యా బుద్ధులు నేర్పించడంలో గర్భిణీ స్త్రీలకు ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన అన్ని రకాల ఫుడ్స్ను అందజేయడంతో పాటు ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవడంలో ప్రముఖ పాత్ర పోషించిన అంగన్వాడి టీచర్ల పట్ల ఆయాల పట్ల నిర్లక్ష్యం ఎందుకని వారు అన్నారు వెంటనే రిటైర్మెంట్ టీచర్లకు ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని లేదంటే పోరాటాలకు సిద్ధమవుతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిల్వర్ రమాకుమారి, నాయకులు చంద్రకళ, లలితా,లక్ష్మీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

# ఆరోగ్యదినోత్సవం ఆరోగ్య సూత్రాలను పాటించాలి

మునగాల, మేజర్‌న్యూస్ : ప్రపంచఆరోగ్య దినోత్సవం సందర్భంగా మునగాల మండల పరిధిలోని కలకోవ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం నందు ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం నాగమణి మాట్లాడుతూ ప్రపంచఆరోగ్యసంస్థ 2025 సంవత్సరానికి తల్లి, బిడ్డల ఆరోగ్యం తీసుకోవాల్సిన రక్షణచర్యల గురించి ఈ సంవత్సరంఅంతా ప్రచారకార్యక్రమాలు నిర్వహిస్తామని తల్లులు, నవజాత శిశువుల ఆరోగ్యం వ్యక్తులకే కాక మొత్తం సమాజ శ్రేయస్సుకు ఆధారమని, ఆరోగ్యకరమైన తల్లి ఆరోగ్యకరమైన తరానికి జన్మనిస్తుందని అన్నారు. ప్రజలు తమజీవన శైలిలో ఆహారపు మార్పులను చేసుకోవడం ద్వారా మెరుగైన ఆరోగ్యాన్ని సంపాదించుకొని సంతోషంగా జీవించవచ్చుఅన్నారు. వేసవికాలంలో ఎక్కువ వాటర్ తీసుకోవాలని ఎండలకు ఎక్కువ దూర ప్రయాణాలు చేయకుండా నాకుజాగ్రత్తలు పాటించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమికఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.శ్రీనివాసరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి దొంగరి సైదులు, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు, ఏఎన్ఎం మొగిలిచర్ల నాగమణి, ఏఎన్ఎం మెడసిన మెట్ల నర్సమ్మ, అంగన్వాడీ టీచర్ ముదిగొండ లలిత, ఆశా వర్కర్ మరియమ్మ, మధ్యాహ్నభోజన నిర్వాహకురాలు కుంభజడ నాగమ్మ, స్వేరో మునగాల మండల అధ్యక్షులు గద్దల మోహన్ కుమార్, మునగలేటి మహేందర్, మునగలేటి విగ్నేష్, స్వీపర్ మైసమ్మ పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలి

## జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 59 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 38, మున్సిపాలిటీ 7, జిల్లా పంచాయతీ శాఖ 7, వైద్య శాఖ 2, సర్వే ల్యాండ్స్, విద్య, వ్యవసాయ, హౌసింగ్, లీడ్ బ్యాంకు, శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని అన్నారు. అనంతరం మన జిల్లాకు సంబంధించి స్టేట్ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించి డిస్పోజ్ చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సైదిరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామానికి చెందిన ముసుకుల సైదిరెడ్డి ఈనెల 5వ తారీకు తన వ్యవసాయ భూమి వద్ద విద్యుత్ షాక్కు గురైన సైదిరెడ్డిని కోదాడ శాసన సభ్యురాలు ఉత్తం పద్మారెడ్డి సోమవారం సైదిరెడ్డి నివాసంలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నల్లపాటి శ్రీనివాస్, మునగాల మండల అధ్యక్షుడు జయపాల్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో కాంగ్రెస్ నాయకుల భోజనాలు

కోదాడ, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిస్టాత్మకంగా చేపట్టిన సన్న రేషన్ బియ్యం విజయవంతంగా నడుస్తుంది అని, సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చిత్రపటాలకు మాజీ సర్పంచ్ చేశారు. సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో సోమవారం లబ్ధిదారులతో కలిసి భోజనం చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్ పార సీతయ్య కోదాడ సింగిల్ విండో మాజీ చైర్మన్ తోట జ్యోతి శ్రీను, మాజీ కౌన్సలర్లు, పాలూరు ఈశ్వరి సత్యనారాయణ, గుండెల సూర్యనారాయణ యాదవ్, సైదా నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ అధ్యక్షుడు బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీ సీతారామచంద్రస్వామి కృపతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

## సీతారామచంద్రస్వామి కళ్యాణంలో పాల్గొన్న కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి దంపతులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : శ్రీ సీతారామచంద్రస్వామి కృపతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ మాజీ ఛైర్మన్, చింతపల్లి మాజీ జడ్పీటిసి కంకణాల. ప్రవీణ వెంకట్ రెడ్డి దంపతులు అన్నారు. చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో సీతా రామచంద్ర స్వామి కళ్యాణంలో కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ రోజు దేశ వ్యాప్తంగా కూడా సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం అత్యంత అంగరంగ వైభవంగా జరుగుతున్నదన్నారు. ఆ సీతారామ చంద్ర స్వామి ఆశీస్సులతో ఈ దేశం,రాష్ట్రం అభివృద్ధి వైపు పయనించి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలన్నారు.ప్రజలందరు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతున్నమన్నారు.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామ ప్రజలు, విరాట్ నగర్ కాలనీ, సమైక్య నగర్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. విరాట్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. అదేవిధంగా చింతపల్లి మండల వ్యాప్తంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాలు కన్నుల పండుగ నిర్వహించారు. చింతపల్లి సాయి సన్నిధిలో సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. చైర్మన్ మంచికంటి. పావని ధనుంజయ దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు ఉన్నారు. అదేవిధంగా చింతపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో శ్రీరామచంద్రస్వామి కళ్యాణోత్సవ వేడుకలు నిర్వహించారు. మాల్ వెంకటేష్ నగర్ లోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఉత్సవాలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్ శ్రీదేవి దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు,మాజీ ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్ దంపతులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంగరేకుల గోవర్ధన్ విజయ దంపతులు, మాస మంజుల భాస్కర్ దంపతులు, బండారు సీతారాములు ధనలక్ష్మి దంపతులు, ఉడిపి హోటల్ మంజునాథ్ దంపతులు, వ్యాపారస్తులు, కిరాణం అసోసియేషన్ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, పురోహితులు శ్రీకాంత్ శర్మ, పాండియన్ పంతులు తదితరులు పాల్గొన్నారు. గోడకొండ్ల గ్రామంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. గోడకొండ్ల గ్రామంలోని రచ్చబండ దగ్గర ఆంజనేయస్వామి ప్రాంగణంలో శ్రీ సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా వైభవంగా జరిపించారు. యువసేన యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మల్లోజు. జగన్ శైలజ దంపతులు అన్నదాన ప్రసాదం ఏర్పాటు చేశారు. యువసేన యూత్ అసోసియేషన్ సభ్యులు ఈదయ్య .దేవుడు, మాదారపు. శేఖర్, కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు. ఈ కళ్యాణోత్సవ కార్యక్రమంలో వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ చైర్మన్ అంగిరేకుల .గోపాల్ లక్ష్మమ్మ దంపతులు, మాజీ సర్పంచ్ కొండూరు శ్రీదేవి. శ్రీనివాస్ దంపతులు, మాజీ ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్ దంపతులు ,శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ ఊరే .లక్ష్మణ్,, తమ్మడగోని .శంకర్, యువసేన యూత్ అసోసియేషన్, కమిటీ సభ్యులు,హనుమాన్ యూత్ అసోసియేషన్, కమిటీ సభ్యులు, శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ మరియు కమిటీ సభ్యులు, ఆలయ ధర్మకర్తలు, ఇడుకుల్ల రాము దంపతులు, గ్యార ఉమా యాదయ్య దంపతులు, వెంకటయ్య, జంగయ్య, వైద్యుల ప్రవీణ్ శర్మ, తదితరులు ఉన్నారు. బాజపెల్లి నిరంజన్ శ్రీదేవి దంపతులు,, పోలేపల్లి నరేష్, గ్యార పోశయ్య, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు ఉన్నారు. సాయంత్రం బుర్రకథ కార్యక్రమం నిర్వహించినట్లు కమిటీ సభ్యులు, బాణాల రంగాచారి, మల్లోజు ఆచారి, వారి మిత్ర బృందం, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు. అదేవిధంగా పోలేపల్లి రామ్‌నగర్‌లో కళ్యాణోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. చైర్మన్ సిద్ధగొని. కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు, పోలేపల్లి రాంనగర్ ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, తదితరులు ఉన్నారు. కురుమేడు గ్రామంలో కళ్యాణోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు. సాయంత్రం అన్న ప్రసాదంతో పాటు, పూజలు భజనలు రథోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్, రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, ఉప్పు శ్రీశైలం, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డు నెంబర్లు ,గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు ఉన్నారు.. వెంకటం పేట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ జితేందర్ రెడ్డి దంపతులు, శ్రీనివాస్ యాదవ్ దంపతులు, కొరివి. యాదగిరి దంపతులు, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు..

# ఘనంగా శ్రీ సీతారామచంద్రస్వామి రథోత్సవ వేడుకలు

## జనసంద్రంగా గోడకొండ్ల గ్రామం

## ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

## పలువురు ప్రముఖులకు సన్మానాలు, పోటెత్తిన భక్తులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామంలో శ్రీ సీతారామ చంద్రస్వామి రథోత్సవ కార్యక్రమాలు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. రచ్చ బండ దగ్గర శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం సమీపంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఆంజనేయస్వామి దేవాలయంలో ఉదయము పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. జాతర సందర్భంగా ఈరోజు సోమవారం రథ హోమము, బలిహరణ, హారతి, రథం పై స్వామివారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. జాతర సందర్భంగా తేరును గ్రామ పురవీధుల గుండా తిప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అంగిరేకుల గోపాల్ లక్ష్మమ్మ, ఆలయ ధర్మకర్తలు ఇడుకుల్ల రాము దంపతులు, భరత్ వారి కుటుంబ సభ్యులు,, గ్యార. ఉమా యాదయ్య దంపతులు, సురిగి వెంకటయ్య దంపతులు, కడారి జంగయ్య దంపతులు, వైద్యుల ప్రవీణ్ శర్మ, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, అంగిరేకుల గోవర్ధన్ దంపతులు, మాస భాస్కర్, మాజీ సర్పంచ్ కొండూరు. శ్రీదేవి శ్రీనివాస్, కంకణాల వెంక రెడ్డి, కాంటెస్టెడ్ గోడకొండ్ల ఎంపీటీసీ అభ్యర్థి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కంకణాల, స్రవంతి రాజేశ్వర్ రెడ్డి, యువసేన యూత్ అసోసియేషన్, శ్రీ హనుమాన్ యూత్ అసోసియేషన్, శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్, అధ్యక్షులు, సభ్యులు, మల్లోజు జగన్, పోలేపల్లి నరేష్, గొడ్డటి. పర్వతాలు, తమ్మడగోని శంకర్, పోశయ్య, ఇడుకుల్ల భరత్, బాజపెల్లి నిరంజన్ శ్రీదేవి దంపతులు, తదితరులు ఉన్నారు. అదేవిధంగా ప్రతిరోజు అన్నదాన దాతలు మల్లోజు శైలజ జగన్, పూల పందిరి దాత గ్యార వెంకటమ్మ పోచయ్య, పూజ సామాగ్రి దాత ఊరే జగన్ బ్రదర్స్, ఉత్సవ విగ్రహాల దాత తమ్ముడగొని శంకర్, టెంట్ సామాగ్రి దాత, శ్రీరామ టెంట్ హౌస్ బాధపెల్లి సైదమ్మ లాలు గౌడ్ గ్రామ పెద్దలను పలువురిని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మెమొంటోళ్లు అందజేశారు. శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయమునకు ముఖ ద్వార తోరణం ఆరు లక్షలతో నిర్మాణ దాతలు చామల రాజమ్మ కేశవరెడ్డి జ్ఞాపకార్థము వారి కుమారులు రఘు మా రెడ్డి, శేఖర్ రెడ్డి, విట్టల్ రెడ్డి నిర్మించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వాళ్ళు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతము, ఉత్సవ విగ్రహాల పల్లకి సేవ, సాయంత్రము గ్రామంలో శోభయాత్ర కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆడపడుచులు, బంధువులు రాకతో గోడకొండ్ల గ్రామం పండుగ వాతావరణం నెలకొన్నది. జాతర సందర్భంగా చింతపల్లి పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. వీటి నగర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఇడుకుల్ల. ఎట్టయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు రాము, భరత్ 2000 మందికి మజ్జిగ పంపిణీ చేశారు. వివిధ గ్రామాల ప్రజలు, పలువురు ప్రముఖులు, గ్రామ పెద్దలు, వంద లాది మంది మహిళలు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటచలపతికి సన్మానం

చౌటుప్పల్,మేజర్‌న్యూస్‌: పట్టణంలోని బంగారిగడ్డకు చెందిన బాల్యం వెంకట చలపతి ఇటీవల బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఎన్నిక కావడం జరిగింది. కాగా సోమవారం కాలనీ వాలైన మాజీ ఎంపిపి చిక్క నరసింహా, మల్లిఖార్జున ఆలయ అధ్యక్షులు ఆవుల యేసుయాదవ్‌లు వెంకటచలపతిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వెంకటచలపతి మాట్లాడుతూ రానున్న రోజుల్లో న్యాయపరంగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎజాష్, కరీం, జంగయ్య, చెరుపల్లి గోవర్ధన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



# వక్ఫ్ అమెన్మెంట్ యాక్ట్ బిల్లుకు వ్యతిరేకిస్తూ ముస్లింల శాంతియుత నిరసన



కోదాడ, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించిన వక్ఫ్ బోర్డ్ అమెన్మెంట్ యాక్ట్ బిల్లును ఉపసంహరించుకోవాలని కోదాడ నియోజకవర్గ ముస్లిం మైనార్టీ కమ్యూనిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని దుర్గాపురం క్రాస్ రోడ్ వద్ద సోమవారం శాంతియుతంగా నిరసన చేపట్టారు. అనంతరం పలువురు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ముస్లింలపై కక్ష సాధింపు చర్యతో లౌకిక రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఇటువంటి మతోన్మాద చర్యలు చేపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న లౌకికవాద వ్యతిరేక చర్యలు అన్నింటిని లౌకిక వాదులు ఖండించాలన్నారు. ప్రభుత్వం బిల్లును ఉపసంహరించుకోకపోతే యావత్ భారతదేశం ముస్లిం సోదరులు అన్ని ప్రజాసంఘాలతో కలిసి ఉద్యమిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మహమ్మద్ సాబ్, మౌలానా, షాబుద్దీన్ మదర్, బాజన్, ఖలీద్, రషీద్, శమీ, ఇమ్రాన్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్ న్యూస్‌: పేదప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్‌రావు అన్నారు. సోమవారం మున్సిపాలిటి పరిధిలోని 14వ వార్డుకు చెందిన బైరం వెంకయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.60 వేల చెక్కును 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలపూడి యోహాన్ ఆధ్వర్యంలో మల్లిఖార్జున్ రావు లబ్ధిదారుడు వెంకయ్యకు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి ఒక్కరికి రాజీవ్ ఆరోగ్యభీమా పథకం కింద రూ.10 లక్షల వరకు అన్ని ఆసుపత్రులలో వైద్యసేవలు అందిచేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. వైద్య సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కష్టపడ్డ వారికి తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు.అర్హులైన పేదలందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు.కార్యక్రమంలో కోలపూడి యోహాన్, పెద్దారపు రామకృష్ణ,దుగ్గి సైదులు, కాంతయ్య,అశోక్, ప్రవీణ్, నిఖిల్, బాబు, నరేష్, వీరబాబు,గణేష్,యేసు,నరసయ్య, మనోజ్, జగదీష్, ఇస్మాయిల్, జ్యోతి, రాధా, కాంతమ్మ మరయమ్మ పాల్గొన్నారు.

# పంట నష్టపోవడంపై విచారణ

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్‌: జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు హుజూర్‌నగర్ ఏడిఏ రవికుమార్ సోమవారం మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో కలుపు మందు కొట్టడం వలన పంట నష్టపోయిన రైతులను, డీలర్‌ను పిలిపించి విచారణ చేపట్టడం జరిగింది. గత వాడరం మండల వ్యవసాయ అధికారి విచారణ చేపట్టి రిపోర్టును జిల్లా అధికారికి నివేదించడం జరిగింది. కాగా మరలా జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశ మేరకు రైతు, శ్రీవెంకటేశ్వర ఫర్టిలైజర్ షాపు యజమాని ముదిరెడ్డి వెంకటరెడ్డిని పిలిపించి విచారించడం జరిగింది. ఈ సందర్భంగా ఏడిఏ రవికుమార్ వాస్తవలు అన్ని పరిశీలించి నివేదికను జిల్లా వ్యవసాయ అధికారికి నివేదిస్తామని తెలిపారు.

# బీజేపి ఆవిర్భావ దినోత్సవం



యాదగిరిగుట్ట, మేజర్న్యూస్ : భారతీయ జనతా పార్టీ 46 ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలోని వివిధ వార్డుల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్, జిల్లా కార్యదర్శి వైజయంతి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6 తారీఖున భారతీయ జనతా పార్టీ ప్రస్థానం అనే ప్రారంభమైంది. నేటికి 46 ఏళ్లు అప్పటినుండి ఇప్పటివరకు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ ప్రజాభిమానాన్ని చురగొని ఈరోజు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా భారతీయ జనతా పార్టీగా అవతరించింది. ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడు వలె పోరాడుతూ సమాజ హితం కోసం జాతీయ సమైక్యత కోసం పోరాడుతున్నాడు. సామాన్య కార్యకర్త కష్టాన్ని గుర్తించి కార్యకర్తకు అందెలమెక్కించే పార్టీ ఏదైనా ఉందంటే అది బిజెపి మాత్రమే మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ వచ్చాక దేశంలో సుస్థిరమైన పాలన కొనసాగుతుంది అవినీతికి తావు లేకుండా ప్రజల శ్రేయస్య పరమావధిగా ప్రధాని పనిచేస్తున్నారు. ఈరోజు ప్రపంచ అగ్రనేత మోడీ కావడం మన యొక్క అదృష్టం బడుగు బలహీన వర్గాల ప్రజలు కూడా బిజెపిలో అత్యంత స్థానం పొంద వచ్చు పట్టణంలో వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి సత్తా ఏంటో చూపిస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ నెంబర్ రచ్చ శ్రీను, పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి, జిల్లా భానుచందర్, మండల మాజీ అధ్యక్షులు గుంటుపల్లి సత్యం పట్టణ ఉపాధ్యక్షులు బందరు మల్లేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు బోడ బుచ్చిబాబు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు మందోజి నరేష్, సీనియర్ నాయకులు నల్ల వెంకటరెడ్డి, తాళ్ల భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

### సిఎస్ఆర్ నిధులు ఎగ్గొడుతున్న

# ఎమ్ఎస్ఎన్ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలి

### బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పిట్టల అశోక్



బీబీనగర్, మేజర్న్యూస్ ః మండలకేంద్రంలో ఉన్న ఎమ్ఎస్ఎన్ పరిశ్రమ సిఎస్ఆర్ నిధులు ఎగ్గొడుతుందని పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పిట్టల అశోక్ డిమాండ్ చేశారు.సోమవారం ఎమ్ఎస్ఎన్ పరిశ్రమ సిఎస్ఆర్ నిధుల కింద బీబీనగర్ పట్టణ అభివృద్ధికి కేటాయించవలసిన నిధులు జమ చేయడంలేదని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి ఎండి జాకీరుద్దీన్ని ఆర్జీఐ కింద వివరాలు అడిగారు.ఈ సందర్భంగా పిట్టల అశోక్ మాట్లాడుతూ ఎమ్ఎస్ఎన్ పరిశ్రమ వెదజల్లుతున్న ఘాటైన వాసనతో కూడిన కాలుష్యం వలన బీబీనగర్ పట్టణ ప్రజలు అనారోగ్యానికి గురువుతున్నారని అన్నారు. కంపెనీ పక్కనే ఉన్న గురుకుల పాఠశాల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.రోగాలు గ్రామస్తులకు లాభాలు కంపెనీకి అన్నచందంగా కంపెనీ వ్యవహారం ఉందని కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సిఎస్ఆర్ కింద బీబీనగర్ గ్రామపంచాయతీకి రావలసిన నిధులు జమ చేయకుండా కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యం చేసి తప్పించుకు తిరుగుతుందని ఆరోపించారు.దీని వివరాలను తెలుసుకోవడానికి కోసం ఆర్జీఐని కోరడం జరిగిందని తెలిపారు.కెమికల పరిశ్రమ కాలుష్యాన్ని అరికట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుటకు గ్రామస్తుల సహకారంతో ప్రభుత్వంపై పోరాటం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెంగల వెంకట్ కిషన్రావు,పంజాల ఈశ్వర్ గౌడ్,ఎండి కుతుబుద్దీన్,ముత్తోజు అశోక్ చారి,మర్రి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి



చౌటుప్పల్,మేజర్న్యూస్ః రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి బిజెపి కార్యకర్త కృషి చేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు చినుకని మల్లేష్యాదవ్లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఎల్లంబావి గ్రామ 65వ బూత్ అధ్యక్షులు కొంగరి వేణుకుమార్ ఆధ్వర్యంలో బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన దిమ్మె వద్ద బిజెపి జెండాను ఎగురవేశారు.అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి బిజెపి కార్యకర్త గడపగ డపకు చేర వేయా లన్నారు.కార్యక్రమంలో కంది లక్ష్మారెడ్డి, శాగ చంద్రశేఖర్రెడ్డి,పొట్టబత్తిని బాలరత్నం, అల్మాసిపేట గౌతమ్,కంది దాన్రెడ్డి, సుర్కంటి రవీందర్రెడ్డి,కంది మల్లారెడ్డి,గుర్రం లింగారెడ్డి,పన్నాల యుగంధర్రెడ్డి, తాటి శివ, కంకాల భాస్కర్, పిల్లలమర్రి శ్రీనివాస్, బలం రాజశేఖర్,గుర్రం భాస్కర్, కంకాల రామ లింగం,మహేష్, గణేష్, సుర్కంటి సంజీవ రెడ్డి, కొయ్యడ వేణు, కుంట్ల వెంకట్రెడ్డి, ఏలె మురళి, బాల వెంకటరత్నం,జల్లా శోభన్, కర్నాటి విష్ణు,కంకాల జంగయ్య,బండారు ప్రభాకర్రెడ్డి,కంకాల కృష్ణ, గండి చంద్రశేఖర్, కంకాల నరేష్, కర్నాటి ప్రభు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమం



చౌటుప్పల్,మేజర్న్యూస్ః మండల పరిధిలోని కొయ్యలగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మేడి యాదగిరి ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.బడిబాట కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మండల విద్యాధికారి గురవారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన అనువజ్ఞులైన ఉపాధ్యాయులచే ఇంగ్లీష్ విద్యాబోధన, ఉచిత భోజన, దుస్తులు, పుస్తకాలు వంటి సదుపాయలు అందుబాటులో ఉంటాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి పాఠశాలల బలోపే తానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# నిబంధనలతో నిరాశకు గురయ్యే అవకాశం

నేరేడుచర్ల,మేజర్న్యూస్ః తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం రుణాల మంజూరీ పట్ల ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్నారని, రుణాలను బ్యాంకులతో ముడిపడి ఉండి మంజూరు కాబడిన లబ్దిదారుల పట్ల నిబంధనలు చూపుతూ వారికి అందక నిరాశకు గురిచేసే అవకాశం ఉందని, పలు నిబంధనలలో సిబిల్ స్కోర్ సరిగా లేదని మీకు ఇవ్వలేమని సాకులతో ప్రభుత్వ సహాయం అందని ద్రాక్షవలే అవుతుందని చలా మంది లబ్ధిదారులకు కోట్లాది రూపాయల బడ్జెట్ వాపస్ పోతుందని టిడిపి సీనియర్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు ఇంజమూరి వెంకటయ్య, నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షులు కొమరాజు లక్ష్మయ్యలు అన్నారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకంలో రుణాల మంజూరీలో సిబిల్స్కోర్ లేదనే నిబంధనలు మినహాయింపు చేయాలని, ఇట్టి విషయంలో మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి చొరవ తీసుకుని సంబంధిత అధికారులకు సిఫారసు చేసి బ్యాంకులో సిబిల్స్ లేదనే నిబంధనలు మినహాయింపు అమలు చేసి ప్రభుత్వం ఇవ్వబోయే రుణాలను పేదలకు అందే విధంగా చూడాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# భీమా చెక్కు పంపిణీ

గరిడేపల్లి,మేజర్న్యూస్ః మండల పరిధిలోని సర్వారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు స్వల్పకాలిక రుణాలు తీసుకున్న రైతులకు గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా మండలంలోని ఎల్బీనగర్ గ్రామానికి చెందిన కర్నె వీరారెడ్డి నామిని అయిన కర్నె విజయకు లక్షరూపాయల భీమా చెక్కును పిఏసిఎస్ చైర్మన్ కమల అందచేశారు. కార్యక్రమంలో గోపయ్య,అశోక్, సతీష్ పాల్గొన్నారు.

# మానసిక వికాసంపై విద్యార్థినులకు అవగాహన

గరిడేపల్లి,మేజర్న్యూస్ః మండల పరిధిలోని గడ్డిపల్లి మోడల్ పాఠశాలలో మానసిక వికాసం విద్యార్థుల భవితవ్యం అనే అంశంపై విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మానసిక వైద్య నిపుణులు డాక్టర్ స్రవంతి విద్యార్థినులు పరీక్షలు ఎలా వ్రాయాలి, ఎదరయ్యే సమస్యలను ఎలా పరిష్కరించకుంటూ ముందుకు వెళ్లాలి, ప్రతి విద్యార్థిని మానసిక స్థైర్యాన్ని ఎలా పెంపొందించుకోవాలి అనే అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు.ఒత్తిడి లేని జీవితాన్ని ఎలా కొనసాగించాలో విద్యార్థినులకు వివరించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ ప్రసన్నకుమారి మాట్లాడుతూ విద్యార్థినులు పరీక్షలంటే భయం వీడి ఇష్టంతో చదవడం ద్వారా భవిష్యత్తు బాగుంటుందన్నారు.కార్యక్రమంలో కందుల శివకృష్ణ, విష్ణువర్ధన్,శైలజ,శాంతి ప్రియ,దామ్లా, మల్లిఖార్జున్రెడ్డి,అనిల్, రమేష్,నాగుల్మీరా, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్సవమూర్తులకు చక్రస్నానం

చౌటుప్పల్,మేజర్న్యూస్ః పట్టణంలోని శ్రీ సీతారాచంద్రస్వామి దేవాలయంలో శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా చివరిరోజు సోమవారం శ్రీసీతారామ లక్ష్మణ హనుమంతుల ఉత్సవమూర్తులకు చక్రస్నానం వేదపండితులు పెద్ది సుధాకర్శర్మ మంత్రోచ్ఛరణల మధ్య దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ల మురళీ, ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్గుప్తా, గుర్రం వెంకటేశం, వర్కాల రవిగౌడ్లచే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ గల 20 రోజుల నుండి పూర్తిస్థాయిలో దేవాలయ కమిటీ సభ్యులు కష్టపడి శ్రీసీతారామచంద్రస్వామివార్ల కళ్యాణ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించుటకు పట్టణ ప్రముఖుల సహకారంతో సందర్భంగా భక్తుల నుండి విశేష స్పందన ఊహించిన దానికంటే వేలాదిగా కళ్యాణాన్ని వీక్షించడం సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు.కళ్యాణానికి ముఖ్య అతిధులుగా వచ్చిన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్రెడ్డిలక్ష్మి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే శ్రీసీతారాముల ఒడిబియ్యం దేవాలయంలో వండటం జరగుతుందన్నారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి

### బీజేపీ యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబాటి తరుణ్ రెడ్డి

బీబీనగర్,మేజర్,న్యూస్ః నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈనెల 13తేదీన మండలకేంద్రంలో భారీ జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని,జాబ్ మేళాను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబాటి తరుణ్ రెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం మండలకేంద్రంలోని రహదారిబంగ్లలో బీజేవైఎం జిల్లా నాయకులు పొట్ట నవీన్కుమార్తో కలిసి జాబ్ మేళాకు సంబంధించిన వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అంబాటి తరుణ్ రెడ్డి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా విద్యావంతులైన నిరుద్యోగులు వేల మంది ఉన్నారని,ఉద్యోగ అవకాశాలు లేక తీవ్ర నిరాశ చెందుతున్న విషయం గమనించి ఈ జాబ్ మేళాను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ జాబ్ మేళాలో 50 కంపెనీలకుపైగా పాల్గొనబోతున్నాయని తద్వారా 5వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు.ఐటీ, ఐటీఈఎస్, కోర్ రంగాలు, ఫార్మా, బ్యాంకింగ్,హాస్పిటాలిటీ, నర్సింగ్, రిటైల్, ఎఫ్ఎంసీజీ, మేనేజ్మెంట్ వంటి విభాగల్లో నైపుణ్యంతో కూడిన ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులకు వెంటనే ఆఫర్ లెటర్లు అదే రోజు అందజేయడం జరుగుతుందని తెలిపారు.నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా నాయకులు దేవరుప్పల శ్రీధర్,మండల ప్రధాన కార్యదర్శి కడెం పాండు,మాజీ వార్డు సభ్యుడు బరిగాల రవి,ఎస్టీ మోర్చా నాయకులు బిచ్చా, బాలు, గ్రామ అధ్యక్షులు విజయ్, శ్రీను,వెంకట్,నర్సింహా,గణేష్,నరేష్,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



### ఆహార ఉత్పత్తుల ధరలు 11 శాతం పెరిగితే

# ఉపాధి వేతనం పెరుగుదల రెండు శాతమా ?

## ఎంపీలకు పెంచినట్లు మూడవ వంతు వేతనాలను కూలీలకు పెంచాలి

### వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ప్రసాద్




కోదాడ, మేజర్‌న్యూస్ : ఆహార వస్తువుల ధరలు 11%, నిరుద్యోగం రేటు ఏడు శాతం పెరిగిందని చెప్పిన కేంద్ర ప్రభుత్వ గణాంకాలను పక్కనపెట్టి, ఉపాధి కూలీల కనీస వేతనాన్ని ఏడు రూపాయలకు పెంచడం గ్రామీణ పేదలను అవమానించడమే అవుతుందని, పార్లమెంట్ సభ్యులు ప్రస్తుతం ఉన్న వేతనంలో మూడో వంతు వేతనాన్ని అదనంగా పెంచుకున్నట్లు ఉపాధి కూలీల వేతనాన్ని కూడా సవరించి అదే మాదిరి పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ప్రసాద్ అన్నారు. సోమవారం కోదాడలోని సుందరయ్య భవన్‌లో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్క్ షాప్‌కు ముఖ్య అతిధిగా ఆయనహాజరై మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం 26,000లను అమలు చేయాలని చెప్పిన, పార్లమెంట్ పరిగణలో తీసుకోకపోవడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. కేరళలోని వామపక్ష ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు అమలు చేస్తున్నట్లు రోజు కూలి ఎనిమిది వందల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. 2022 నుండి2025 మధ్య గోవాలో గరిష్టంగా 10.56% వేతనం పెరిగి 400 రూపాయలకు చేరిందని అదే కాలంలో ఉత్తరప్రదేశ్ ఉత్తరాఖండ్ రాష్ట్రాలలో 3.02 శాతానికి మాత్రమే వేతనం పెరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో 300 రూపాయల నుండి 307 రూపాయలకు మాత్రమే పెరి గింది. ఇంత పెద్ద మొత్తంలో ప్రభుత్వం అమలు చేసే పనిలోనే వేతన వ్యత్యాసాలు ఉండటం. ఈ రకమైన నిర్ణయం పెద్ద ఎత్తున ఆర్థిక అసమానతలు పెరగడానికి దారితీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో సామా జిక, ఆర్థిక అసమానతలు పెరిగే ప్రమాదం ఉందన్నా రు. తక్షణమే కేంద్ర గ్రామీణ మంత్రిత్వ శాఖ పునరాలోచన చేసి పెరిగిన ధరలకు అనుగు ణంగా కనీస వేతనాన్ని ఎనిమిది వందల రూపాయలకు పెంచాలని పని దినాలను 200 రోజులకు పెంచాలని పట్టణ ప్రాంతాలకు పనిని విస్తరిం ప చేయాలని డిమాండ్ చేశారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెల్లిందని ఆరోపించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12,000 ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్న ఇచ్చిన హామీని అమలు చేయడంలో గోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు అధ్యక్షుతన జరిగిన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, నాయకులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే జయవీర్ చింతగూడెం గ్రామంలో

# సన్న బియ్యం సహపంక్తి భోజనం

### ప్రతి పేదవాడు ప్రభుత్వం అందించే ఫలాలని సద్వినియోగం చేసుకోవాలి





హాలియా, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్నబియ్యం కార్యక్రమంలో భాగంగా నిరుపేద ఇంట్లో సన్న బియ్యం సహపంక్తి భోజనం కార్యక్రమం నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి సోమవారం చింతగూడెం గ్రామంలో కూరాకుల పార్వతమ్మ కృష్ణయ్య ఏర్పాటుచేసిన సన్న బియ్యం సహపంక్తి భోజనంలో పాల్గొని గ్రామస్తులతో కలిసి భోజనం చేశారు, ఎమ్మెల్యే మాట్లాడుతూ తెల్ల కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరుగుతుంది, ప్రతి పేదవాడు ఈ ప్రభుత్వం అందించే ఫలాలని అందిపుచ్చుకొని రాష్ట్ర ప్రభుత్వానికి చేదోడువాదోడుగా ఉండాలని కోరారు. తదనంతరం మీసాల ఆనందం కాంగ్రెస్ కార్యకర్త చనిపోవడం జరిగినది, అతని ఇంటికి వెళ్లి ఆర్థికంగా సహాయం చేసి మీకు ఎలాంటి అవసరాలు ఉన్నా కూడా నాకు తెలిపితే ఆ పనిని చేసి పెడతానని ఆ కుటుంబానికి భరోసా ఇవ్వడం జరిగినది, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, పారిశ్రామికవేత్త బైరెడ్డి కోటిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాకునూరు నారాయణ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ కాలసాని చంద్రశేఖర్, చింతల చంద్ర రెడ్డి, రాజ రమేష్ యాదవ్,నకిరేకంటి సైదులు మాదిగ, నిమ్మల లక్ష్మారెడ్డి, మందడి సుధాకర్ రెడ్డి, చెరుపల్లి ముత్యాలు, కూరాకుల రామయ్య, మల్ రెడ్డి, భాను చందర్ రెడ్డి, ఆవుల యాదయ్య, సోమరాజు కూరాకుల సైదులు, సింగం రాము, కూరాకుల రామయ్య, సింగం శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

# నేటి నుండి స్వామివారి తిరుకళ్యాణ మహోత్సవాలు

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీ శాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో ఈ నెల 8 నుండి 16వ తేదీ వరకు స్వామివారి తిరుకళ్యాణ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో ఎమ్.పి లక్ష్మణ్ రావు, ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు ఈ నెల 12 న స్వామివారికి ఎదుర్కోళ్లు,కళ్యాణ మహోత్సవము జరుగు తుందన్నారు.తిరుకళ్యాణ మహోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

# ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత



చిట్యాల, మేజర్‌న్యూస్ : గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించి, వారి సమస్యలు పరిష్కరించాలని సిఐటీయు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (సిఐటీయు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, యంపిడిఓ ఎస్‌పి.జయలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ ప్రభుత్వ జీవో నెంబర్ 51ని సవరించి, మల్టీ పర్పస్ వర్కర్ విదానాన్ని రద్దు చేయాలని కోరారు.అర్హులైన సిబ్బందికి ప్రమోషన్‌లు కల్పించాలని అంశాలపై ప్రభుత్వం స్పందించకపోతే ఏప్రిల్ 19 తర్వాత సమ్మె చేయవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు యాదయ్య, గణేష్, ప్రేమలత, శంకరయ్య, రేణుక, రాములు, జోగు యాదయ్య, వసంత పాల్గొన్నారు.

## శివాలయంలో

# సీతారామచంద్ర స్వామి పట్టాభిషేకం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి అనుబంధాలయమైన శివాలయంలో సీతారామచంద్ర స్వామి పట్టాభిషేకం, శాస్త్రోక్తంగా కొనసాగింది. కొండపై అనుబంధ ఆలయంగా కొనసాగుతున్న శివాలయంలో శ్రీరామనవమి వేడుకలలో భాగంగా సీతారామచంద్రస్వామి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలు బంగారు ముత్యాల ఆభరణాలతో, దివ్య మనోహరంగా అలంకరించిన అర్చకులు, పంచసూక్త పారాయణములతో అభిషేకము నిర్వహించి అనంతరం ప్రత్యేక వేదిక పై అధిష్టింప చేసి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ వేడుకల్లో ఆలయ అనువంశిక ధర్మకర్త చైర్మన్ నరసింహ మూర్తి, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులను

# ప్రారంభించిన ప్రభుత్వ విప్

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో రైల్వే అండర్ పాస్ వద్ద బీటీ రోడ్డు పనులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు. నిర్మాణం జరుగుతున్న బీటీ రోడ్డు వద్ద కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడు తూ ఆలేరు నుండి కొలనుపాక రోడ్డు వద్ద గత ప్రభుత్వాలు పట్టించుకోకుండా నిలిచిపోయిన అండర్ పాస్ బ్రిడ్జి పనులను ప్రారం భించి. ఈ ప్రజాప్రభుత్వంలో పూర్తి చేశామన్నారు. దానితో పాటు బీటీ రోడ్డు పనులను కూడా ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

